

# పెళ్లిపై ప్రభాస్ ఆసక్తికర పోస్ట్.?

**విశ్వంభర, సినిమా :** టాలీవుడ్ ఇండస్ట్రీలో మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచిలర్ హీరో ఎవరు అంటే అందరికీ టక్కున ప్రభాస్ పేరు గుర్తుకు వస్తుంది. ఈయన కన్న ఇండస్ట్రీలో చాలా చిన్నవారు ఇప్పటికే పెళ్లిళ్లు చేసుకొని సెటిల్ అయ్యారు. ఇప్పటివరకు ప్రభాస్ మాత్రం పెళ్లి గురించి ఎక్కడ స్పష్టంగా వివరించిన దాఖలాలు లేవు. అయితే తాజాగా ప్రభాస్ సోషల్ మీడియాలో పెట్టిన పోస్ట్ ప్రస్తుతం సంచలనంగా మారింది. రెబల్ స్టార్ చేసిన ఈ పోస్ట్ చూస్తే మాత్రం తప్పకుండా పెళ్లి చేసుకోబోతున్నారని తెలుస్తోంది. ప్రభాస్ ఇంస్టాగ్రామ్ స్టోరీ ద్వారా పోస్ట్ షేర్ చేస్తూ.. "డార్లింగ్స్.. మొత్తానికి మా జీవితంలోకి ప్రత్యేకమైన వ్యక్తి రాబోతున్నారు వెయిట్ చేయండి" అంటూ ఈయన చేసిన ఈ పోస్ట్ ఆసక్తి రేపుతోంది. అయితే ఈ పోస్ట్‌పై భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. కొందరు ప్రభాస్ పెళ్లి చేసుకోబోతున్నారని అటుండగా.. మరికొందరు మాత్రం సినిమా ప్రమోషన్ కోసం పెట్టి ఉంటారని అభిప్రాయపడుతున్నారు..

# బంపరాఫర్ కొట్టేసిన బుట్టబొమ్మ

విశ్వంభర, సినిమా : టాలీవుడ్ స్టార్ హీరోయిన్‌గా దూసుకెళ్లిన పూజాహెగ్దేకు ఇటీవల సరైన హిట్ లేక నిరాశలో ఉంది. ఆచార్య, రాధేశ్యామ్, బీస్ట్ సినిమాలు ఆశించిన ఫలితాలను ఇవ్వకపోవడంతో చేతికందిన సినిమాలు చేజారిపోయాయి. ఇలాంటి సమయంలో బుట్టబొమ్మ పూజాహెగ్దే సౌత్‌లో సినిమాలు చేయడం మానేసి బాలీవుడ్ బాటపట్టింది. ఈ క్రమంలో సౌత్‌తో కమ్ బ్యాక్ ఇవ్వడానికి పూజా ఆతృతగా ఎదురుచూస్తోంది. తాజాగా బుట్టబొమ్మకు బంపరాఫర్ దక్కింది. కార్తీక్ సుబ్బరాజ్ దర్శకత్వంలో తమిళ్ స్టార్ సూర్య హీరోగా 'సూర్య 44' చిత్రంలో హీరోయిన్‌గా ఎంపికైంది. ఈ విషయాన్ని చిత్ర యూనిట్ త్వరలోనే అధికారికంగా ప్రకటించనుందట. పూజా హెగ్దే, సూర్య కలిసి సినిమా చేయడం ఇదే మొదటిసారి. ఈ సినిమా షూటింగ్ జూన్ 2న అండమాన్ దీవుల్లో షూటింగ్ ప్రారంభించనున్నట్లు చిత్రయూనిట్ ప్రకటించింది. అండమాన్ దీవులు, ఊటీ, తమిళనాడులోని ఇతర ప్రదేశాలలో 40 రోజుల సుదీర్ఘ షెడ్యూల్‌ను టీమ్ ప్లాన్ చేసింది. ఈ చిత్రంలో మలయాళ నటుడు జోజు జార్జ్ ఒక ముఖ్యమైన పాత్రలో నటించనున్నట్లు తెలుస్తోంది. 2డి ఎంటర్టైన్మెంట్, స్టోన్ బెంచ్ ఫిల్మ్స్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ చిత్రానికి సంతోష్ నారాయణన్ సంగీతం సమకూర్చనున్నారు.



## హాలీవుడ్ మ్యాగజైన్ కవర్ పేజీపై తెలుగమ్మాయి

విశ్వంభర, సినిమా : ఓ తెలుగమ్మాయి ఇప్పుడు హాలీవుడ్ ఇండస్ట్రీని షేక్ చేస్తోంది. చిన్న వయసులోనే నటిగా కెరీర్ ప్రారంభించిన ఈ అమ్మాయి ఇప్పుడు హాలీవుడ్‌లో వరుస అవకాశాలు దక్కించుకుంటోంది. ఆమె మరె- వరో కాదు హాలీవుడ్ లేటెస్ట్ సెన్సేషన్ అవంతిక వందనపు. సూపర్ స్టార్ మహేశ్ బాబు 'బ్రహ్మోత్సవం' సినిమాలో బాల నటిగా ఎంట్రీ ఇచ్చిన ఈ తెలుగమ్మాయి ప్రస్తుతం హాలీవుడ్ లో అదరగొడుతోంది. టాలీవుడ్, బాలీవుడ్ నుంచి కాకుండా ఏకంగా హాలీవుడ్ నుంచి హీరోయిన్‌గా ఎంట్రీ ఇచ్చి అందిరినీ ఆశ్చర్యపరిచింది. అవంతిక ఇటీవల 'మీన్ గర్ల్స్' అనే హాలీవుడ్ చిత్రంలో నటించగా ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా హిట్‌గా నిలిచింది. ప్రస్తుత టీనేజ్ యువత ఆలోచనల ఆధారంగా వచ్చిన ఈ చిత్రం ఆమెకు మంచి పేరును తెచ్చిపెట్టింది. ఇప్పుడు ఈ తెలుగమ్మాయి ఏకంగా ఒక ప్రముఖ హాలీవుడ్ మ్యాగజైన్ కవర్ పేజీపై దర్శనమిచ్చింది. అయితే, మ్యాగజైన్ కవర్ పేజీపై ఊహించని లుక్‌లో ఆమె కనిపించడంతో అందరూ షాక్ అవుతున్నారు. హాలీవుడ్ లో రాణిస్తున్న బ్లాక్ బ్యూటీస్‌ని హైలైట్ చేసే 'గలౌరి' మ్యాగజైన్ కవర్ పేజీపై అవంతిక వందనపు దర్శనమిచ్చింది. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన ఫొటోలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతున్నాయి. గ్రే కలర్ హెయిర్, గ్రే కలర్ డ్రెస్‌లో హాలీవుడ్ హీరోయిన్‌లా ఆమె మెరిసిపోతోంది. ఇలా డిఫరెంట్ లుక్‌లో కనిపిస్తున్న అవంతికను చూసి నెటిజన్లు ఆశ్చర్యపోతున్నారు.



# కీలక మ్యాచ్‌లో ఆర్‌సీబీ డేంజరస్ ప్లేయర్ రీఎంట్రీ

**విశ్వంభర, స్పోర్ట్స్ :** ఇండియన్ ప్రీమియర్ లీగ్ 17వ ఎడిషన్ చివరి దశకు చేరుకుంది. ఇప్పటికే మూడు జట్లు ప్లే ఆఫ్స్‌కు అర్హత సాధించగా మరో స్థానం కోసం ఇరు జట్ల మధ్య గట్టి పోటీ నెలకొంది. ప్లేఆఫ్‌లోకి ప్రవేశించే నాలుగో జట్టును శనివారం (మే 18) నిర్ణయించనున్నారు. ఆ రోజున ఎం. చిన్నస్వామి స్టేడియంలో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు వర్సెస్ చెన్నై సూపర్ కింగ్స్ మధ్య హై వోల్టేజ్ మ్యాచ్ జరగనుంది. ఈ మ్యాచ్‌లో సీఎస్‌కే గెలిస్తే ప్లే ఆఫ్ ఖాయం. ఆర్సీబీ ఇంకా 11 బంతులు మిగిలి ఉండగా లేదా 18 కంటే ఎక్కువ పరుగుల తేడాతో గెలిస్తే, ఆ జట్టు టాప్ 4లో ఉంటుంది.ఎంతో ప్రాధాన్యత సంతరించుకున్న ఈ మ్యాచ్‌కి ముందు ఆర్సీబీ అభిమానులకు శుభవార్త అందింది. ఇది సీఎస్కే ఆందోళనను ప్రారంభించడం ఖాయం. శనివారం నాటి మ్యాచ్‌లో తుఫాన్ బ్యాట్స్‌మెన్ గ్లెన్ మెక్‌వెన్ ఆర్‌సీబీ తరపున ఆడడం దాదాపు ఖాయమైంది. దీనికి కారణం ఉంది. ఇప్పటి వరకు, మ్యాక్స్‌వెల్ ఒక ముఖ్యమైన మ్యాచ్ లేదా డూ-ఆర్-డై మ్యాచ్‌లో అద్భుత ప్రదర్శన చేశాడు. అలాగే, ఆర్సీబీ లక్ష్యాన్ని ఛేదించే అవకాశం వస్తే, ఆ జట్టు త్వరగా ఛేజింగ్ చేయాల్సి ఉంటుంది. కాబట్టి, ఇక్కడ మాక్స్వెల్ చాలా ముఖ్యమైన పాత్ర పోషిస్తాడని జట్టు ఎదురుచూస్తోంది. కాబట్టి మ్యాక్స్ మళ్లీ ప్లేయింగ్ ఎలెవన్‌లోకి వస్తాడని తెలుస్తోంది.

### విల్ జాక్స్ ఉంటాడా..

కీలకమైన మ్యాచ్‌కు ముందు ఆర్సీబీ కి అతిపెద్ద షాక్ ఏమిటంటే, ఫామ్‌లో ఉన్న బ్యాట్స్‌మన్ విల్ జాక్స్ జాతీయ జట్టు కారణంగా ఇంటికి తిరిగి వచ్చాడు. దీంతో అతని స్థానంలో గ్లెన్ మాక్స్‌వెల్ రానున్నారు. ఐపీఎల్ 2024లో మ్యాక్స్‌వెల్ తన అత్యుత్తమ క్రికెట్ ఆడలేదు. అయినప్పటికీ, అతని నైపుణ్యం, అనేకసార్లు నాకౌట్ ఎన్‌కౌంటర్లు ఆడిన అనుభవం ఆర్సీబీకి లాభిస్తుంది.





# ధోనీ నుంచి అసలైన షో చూడబోతున్నాం: మాజీ క్రికెటర్

**విశ్వంభర, స్పోర్ట్స్ :** ఐపీఎల్(ఇండియన్ ప్రీమియర్ లీగ్) 17వ సీజన్‌లో చెన్నై తన లీగ్ స్టేజ్‌లో చివరి మ్యాచ్ ఆడబోతోంది. చిన్నస్వామి స్టేడియం వేదికగా బెంగళూరుతో తలపడేందుకు సిద్ధమవుతోంది. చెన్నై ప్లే ఆఫ్స్‌కు వెళ్లకపోతే ఎంఎస్ ధోనీ ఆడే చివరి మ్యాచ్ ఇదే అవుతుందని భారత మాజీ క్రికెటర్ వరుణ్ ఆరోన్ పేర్కొన్నాడు. అయితే, ధోనీ నుంచి అసలైన ఆట బెంగళూరుపై చూడబోతున్నామని తెలిపాడు. అయితే, ఈ మ్యాచ్‌కు వర్షం ముప్పు ఉందనే ఆందోళన అభిమానుల్లో నెలకొంది. ఈ మ్యాచ్ జరగాలని ప్రతిఒక్కరూ ఆశగా ఎదురుచూస్తున్నారు. కాగా, శనివారం ఎంఎస్ ధోనీ షోను చూస్తామనే నమ్మకం తనకుందని ఆరోన్ తెలిపాడు. ఇప్పటివరకు ఈ సీజన్‌లో మనం ధోనీ ఆటను చూశాం...అయితే, చిన్నస్వామి స్టేడియంతో ధోనీకి ప్రత్యేక అనుబంధం ఉన్నట్లు చెప్పుకొచ్చాడు.అద్భుతమైన ఇన్నింగ్స్‌లు ధోనీ ఇక్కడ ఆడాడని అన్నాడు. గతంలో ఓసారి చివరి ఓవర్‌లో 20 పరుగులను ఒక్కడే బాదేశాడని గుర్తు చేశాడు. అయితే, ధోనీ అత్యంత ప్రమాదకారి అని వ్యాఖ్యానించాడు. మరోసారి అతడి నుంచి ఇలాంటి ఇన్నింగ్స్ కచ్చితంగా వస్తుందని అభిప్రాయం వ్యక్తం చేశాడు ఆరోన్. కాగా, ప్రస్తుత సీజన్‌లో ధోనీ ఇన్నింగ్స్ చివర్లోనే బ్యాటింగ్‌కు వస్తున్నాడు. ఒకటి లేదా రెండు ఓవర్లు ఉన్నప్పుడు ధనాధన్ షాట్లతో అలరించాడు. ఇప్పటివరకు 13 మ్యచుల్లో 136 పరుగులు రాబట్టాడు. అందులో ఎక్కువగా బౌండరీల రూపంలో వచ్చినవే. అయితే, ఈసారి మాత్రం ఇంకాస్త ముందుగా బ్యాటింగ్ చూడాలనేదే అభిమానుల కోరిక అని ఆరోన్ వ్యాఖ్యానించాడు.



# పిల్లలతో కలిసి క్రికెట్ ఆడిన పాట్ కమిన్స్!

**విశ్వంభర, సరూర్ నగర్ :** ఎస్ఆర్‌హెచ్ కెప్టెన్ పాట్ కమిన్స్ తాజాగా ఓ ప్రభుత్వ పాఠశాలలో సందడి చేశారు. ఈయన ప్రభుత్వ పాఠశాలకు వెళ్లడమే కాకుండా అక్కడ ఉన్నటువంటి విద్యార్థులతో కలిసి సరదాగా క్రికెట్ ఆడటంతో ఇందుకు సంబంధించిన ఈ వార్త కాస్త వైరల్ గా మారింది. పాట్ కమిన్స్ సరూర్ నగర్ లోని కర్మన్ ఘాట్ ప్రభుత్వ పాఠశాలకు వెళ్లారు. అక్కడికి చేరుకున్న ఆయన అక్కడ పిల్లలతో సరదాగా ముచ్చటిస్తూ సందడి చేశారు. అనంతరం వారితో కలిసి క్రికెట్ ఆడారు. ఇకపోతే ప్రస్తుతం జరుగుతున్న ఐపీఎల్ మ్యాచ్లలో భాగంగా ఎస్ఆర్ హెచ్ ప్లే ఆప్స్ కి వెళ్లడంతో ఈసారి కప్పు తప్పకుండా గెలుస్తుందని అక్కడ విద్యార్థులు ఆయనకు తెలియచేయడమే కాకుండా ఆల్ ద బెస్ట్ కూడా తెలిపారు. ఇకపోతే గురువారం కురిసిన వర్షాలు కారణంగా మ్యాచ్ రద్దు అయిన విషయం తెలిసిందే. ఇలా మ్యాచ్ రద్దు కావడంతో పాట్ కమిన్స్ సరదాగా ప్రభుత్వ పాఠశాలకు వెళ్లి అక్కడ పిల్లలతో సమయం గడిపారు. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన ఫొటోలు వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.






Edited, Printed, Published & Owned by Dr. KACHAM SATYANARAYANA. Printed at DVM Multi Colour Offset Printers, Dilsukhnagar, Hyderabad - 500060. Telangana.
Published at #204, 2nd Floor, Badam Complex, Opp. Metro Pillar No. 1560, Chaitanyapuri X Road, Hyderabad - 500060. Telangana.EDITOR: Dr. KACHAM SATYANARAYANA. Cell: 9441222429 | Email: vishwambhara.daily@gmail.com